ఆంధ్రపత్రిక ★ సారస్వతానుబంధం

1951 సం॥ జూన్ 3-వ తేదీ, ఆదివారము

తెలుగు కథానికల పోటీలో బహుమతిపొందిన వాలుగవ కథ

పాపాయి - రూపాయి

కథకులు శ్రీ కొమరవోలు వేంకటసుబ్బారావుగారు

కోటిరెడ్డి చదువుకున్న నాగరికుడు

బుద్ధెఱిగి బప్పటినుంచి పోస్టులలో కొన్నాళ్లు, బోర్డింగులలో కొన్నాళ్లు, అక్కడా ఇక్కడా ఖాళీ లేకపోతే, పట్టుయిన హోటలులో కొన్నాళ్లూ ఉండి చదువుకున్నవాడేకాని, అమ్మ నాన్న దగ్గఱ ఉంటేగాని పిల్లదని కాని, బాల్యగొంతు పడు రాయి పొందులూగా వెళ్లాడుతానని కాని బాజరబందీ పడ్డవాడు కాడు కాకపోయినా ఇంటిదగ్గఱ తలవాటి తాటి ప్రమాణంగా ఉన్న జంజాటాన్నీ, సంపాదాన్నీ, వ్యవసాయాన్నీ, తన పరామరిక దప్పితే పండబాటేదైనా ఎండి ఊరుకునే ఊరు నిండిన కమతాన్నీ విడిచిపెట్టుకుని, ఎంతో ఒక్కగానొక్క కొడుకైనా, ఇతరాన్ని కోసం ప్రత్యేకంగా ఇల్లూ జాకీలీ కదుల్చుకునిపోయి పట్నం కాపురంపెట్టి ఆ అరవ పనుల్ జాకీ జీవనంలో తలదూర్చి లాయిలా పాడడానికి అచ్చిరెడ్డికి అవకాశమూ లేదు; అది పవ్యమైన పనీ అనిపించలేదు

అచ్చిరెడ్డిదంతా ఒక రకమైన మాట్లు, రూపాయకు 16 అణాలవంతు కచ్చితమైన రైతు! సుఖాన్ని మఱిగి ఒళ్లు బద్ధకించే స్వభావంకాదతనిది పొలంపాటుకు వెనుదీసేవాడు కాడు కష్ట విగట్టి కూలీలతో సమానంగా కాసుకూడా వంచిన నడుమెత్తకుండా జారుల్లో, కలుపుల్లో, కోతల్లో, పని చేస్తుంటే ఇంత పున్న ఆసామికి యింత ఓపికో అని అందరూ విస్తుపోయేవారు తన చేలల్లో పని చేసిన కూలీలకు పండిన పంటలో 16 వ వంతు పంచిపెట్టడమే కాకుండా ఏటేట ఏరువాకలకు దుప్పట్లుకొని పెట్టడమూ, నెల కొక మర్యాదా చాపకూళ్లు పెట్టించడమూ అతనికి పరిపాటిగా ఉండేది అంత పెద్దగా పేరెక్కిన రైతుబిడ్డ కాకపోయినా, పశువుల కోగాల విషయంలో తగిలిన కోటల్లా అతని చెయ్యి చిల్లని చెయ్యి అవుతూ ఉండడముచేత అతనికి పశుబంధువని పేరు బడిపోయింది

మనుష్యుల విషయంలో కూడా అంత చొరవే ఉండేదతనికి నిజాయతీ చనిపాడు పొయంకాలం పొలంనుంచి వస్తూ వస్తూ, గొల్ల పల్లెలో, నా గుంటిల్లో ఆలోపాలోమని శేకలు వినిపించే సరికి, ఒక్కఅంగలో లచ్చిరెడ్డి గుమ్మంలో దూకాడు జాగులు పెళ్లాం అచ్చాలు కడ్లలా అయిపోయిన విడ్డెత్తుకుని ఏడుస్తున్నది ఎల్ల బాడు నిట్ట నీలుగుపోయి నిలువుగ్రుడ్లుపడి చూస్తున్నాడు

ఇంకా 'చూస్తారేమ్రా' అని లచ్చిరెడ్డి నోట్లో వెలుగుతూన్న బంగారు చుట్టను గుప్పుగుప్పుమనిపించి ఎల్లగా విప్పకణిక తీసేలాగా ఒక్కదమ్ముపీల్చి విడ్డనొసట చుట్టుకున్న అంటించి ఒక్కటుగుంపేపు అదిమి పట్టుకున్నాడు విడ్డ కెవ్వుమని శేకేసి విళ్లం తోడులాగా ఎగిరిపడి ఏడవసాగాడు నొప్పుగా దూపాయంత పుండుపడినా దరిమెలా జాలు గండ్లకు కలకా అమ్మవారొచ్చి ఎత్తుకుపోయేదాకా ఆవిడ జోజుల చీదినైనా లేదు

అచ్చిరెడ్డి భార్య పున్నమ్మకు ఊళ్ళో పొలిత్తువచ్చినా, ఉత్సవాలు వచ్చినా, పిడుగులుగట్టి విస్తళ్లు వేయించడమూ, కొట్టి కోలాటాలుంగా అన్నసంతర్పణలు చేయించడమూ బాగాఅలవాటు పూర్వకాలంనుంచీ, గ్రామదేవత లాటిపిలిస్తేపలికేవాళ్లు ఒకపాలి వాళ్ల బుడిగావు తొలిమాలు తుతి ఈనలేక అవస్థపడుతూఉంటే పాలిగాడిచేతికి జాలుగు రూపాయలిచ్చి ఏటను తెప్పించి దిష్టితీయించి ఊళ్ళో పోలేరమ్మకు సమర్పించి 'అమ్మా! నోటులేని పశువును నీకే కాపాడాలి' అని ప్రార్థించేసరికి అవు సుఖంగా ఈని ఊరుకుంది తల్లీ దూడా సుఖంగా ఉండిపోయాయి ఇప్పటికీ పున్నమ్మ అప్పుడప్పుడీసంగతి చెప్పుతూనే ఉంటుంది

కాని లచ్చిరెడ్డి నెల్లిపోవడముతో పున్నమ్మకేగాక అయింటికే అపూర్వకాలపు కళ్లకాంతులూ మాసిపోయినయి దేవతలుకూడా పున్నమ్మకు తమ మహిమలు అంతగా చూపించక్కర్లేదనుకున్నారు. కోటిరెడ్డి పెత్తనం రాగానే పూర్వం శాలుగిళ్ల ముందువాళ్ళ వంతి ఉండేచోట చక్కటి రేడియోపెట్టి రకరకాల బంగాళా వెలిసింది చుట్టూ పన్నని లేత నీలిరంగు ప్రహారీ, ఇంటిముందు రకరకాల గోటన్సు, పెంకీను పెంకుల ఆర్చీలకు వెదురుబద్దలరంగు తెరలు, ఇంటిముందు తోటలో సింహాళ నడుములమీద పాలరాతి చెంచీలు, ఆరంస్ట్రాంగు కంపెనీ ఉక్కుగేటు ఈ అట్టహాసాలతో ఆ ఊరికి ఈయిల్లూకలిగిపోయింది ఇదివఱకు ఇంటికి చేర్చి కట్టిఉన్న పశువులకొట్టాము పడమటి పొలానికి మార్చబడింది ఐదుసావిళ్లతో అక్కడ ఒక డైరీ ఫారం నిర్మించాడు కోటిరెడ్డి వీటికివసాలు బయటినుంచే పాలగదిలోకి పడబోయడానికి గరాటేలు, చీమలు దూరని ఈగలువాలని గదుల్లోకి పాలన్నీ ప్రవహించడానికి ఏర్పాట్లు, అది పీసాలకుపట్టి మాతలు పేసే యంత్రాలూ గదులలోనికి ఈగలు దూరకుండా ఆవిరి తెరలూ, పశువు పశువుకూ ప్రత్యేకంగా నంబర్లూ, రోజూ ఇచ్చేపాలకు తల కొక రికార్డు, పాలతూకాలూ, పాలుఎతికేమరలూ పచ్చిపాలలో పన్ను తీసే మరకవ్వాలూ, క్రొత్తగా వచ్చిన పశువులను పరిశుద్ధపఱిచే మందు గాబులూ, వాటాని కొకసారి ప్రతి పశువునూ తూకం వేయడానికి కాటాలూ, రోగాలువస్తే నీళ్లు త్రాగించే ముందుగోలేలూ, ఫారంలో కోటిరెడ్డి ఆజ్ఞమీద ఏర్పాటు చేయబడినాయి క్రొత్త క్రొత్త జాతులైన తోటపెద్దులనూ, తోట దున్నలనూ విదేశాలనుండి తెప్పించడమువల్లనూ, కృత్రిమ దౌహృద క్రియల వల్లనూ, పూర్వంకంటే మిక్కిలి బలిష్ఠమైన పశువులను తయారు చేయించాడు కోటిరెడ్డి ఫారంలో పశువులముందు ఊళ్లో పశువులు దిగడిపుపుకు కూడా పనికిరాచ్చేలాగా కనిపించడములేదు కాని ఊళ్లో పెద్దలుమాత్రం డైరీలో మనకు అచ్చిరానపనులు చాలా జరుగుతూ ఉంటయ్యని అనుబ్బుగా చెప్పుకుంటూ ఉండేవారు

కోటిరెడ్డిని పెండ్లాడిందిమొదలు కాంతం కూడా ఇతర చింతలు మానుకుని మొగుడి తోడిదే లోకమన్నరీతిగా కాలక్షేపం చేస్తున్నది తన మనిషిమైన బంగారు దేహాన్ని ఏయే విధంగా పోషించుకుంటే కోటిరెడ్డికి ఆనందం సమకూరుతుందో ఆయా విధానాలను అన్వేషించడంకంటే వేరే మహాకార్యం ఏదీ ఆమె ప్రథాంగా పెట్టుకోలేదు తన గులాబీ రెక్కల్లు మాయకుండానూ, వంపువంపుల వక్షస్థలం వంగిపోకుండానూ, పిడికిట కిమిడే నడుము పెద్దది కాకుండానూ, గాజుల పొట్లాలవంటి చేతులు కసుగందకుండానూ రెడ్డికి పూర్ణానందం సమకూరుస్తుంటే, అతన్ని మరపింపజేసి తాను అతని వంశాన్ని నిలపగలగడంకంటే తన జన్మ కింకేమి కావాలనుకుంది కాంతం తన భర్తకంటే అందమైన పురుషుడుగాని, ఆనందమిచ్చే వ్యక్తిగాని ఎవరికి కావలసిందుగలడని ఆమె దృఢవిశ్వాసం, అతనినుండి తన కభిలషించే ఆనందమూ అతిలోకంగానే ఉంది అతనూ మమకారంగా మాట్లాడగలడు, సమ్మోదగలడు; మైమఱచేలాగా కథలూ, కబుర్లూ చెప్పగలడు; మనపెళ్లి ముసలులోగలడు;—అసలైన ఘట్టంలో రసజ్ఞిభామిని, ఇంకేం గావాలి? చీరలూ రవికలూ పుట్టింటి వాళ్లిచ్చినవే చాలు మెడ క్రుంగిపోయే బంగారం పెట్టాలు అత్తవారు పెళ్లిలో; రకానికొక చీర, రోజూ అడగకుండానే తెచ్చిస్తూ ఉంటాడు కోటిరెడ్డి

ఇంత ఉన్నా—డబుల్ కాటు మీద ఎప్పుడూ పెత్తిగిపోయే పక్కను సరిగా చేయడానికీ, తన వీంగారాన్ని సరిగా దిద్దడానికి పెట్టుకున్న అచ్చాలే లేకపోతే నిజానికి కాంతాని కేమీ తోచేదికాదని చెప్పవచ్చు ఎటొచ్చీ బాలుగైదు నెలలుగా అచ్చాలు గూడ ఓపలేనిది కావడంవల్ల

"ఏమోబాబు, మీరు రూపాయలు అణాలు లెక్కలు చెబుతున్నారు నాకుమాత్రం నోరులేని పశువులనుచేసి ఏమో చేయరాని పనులన్నీ చేస్తున్నారనిపిస్తున్నది ఇంటికి పోదామింక" అన్నది విషాదంగా కాంతం

ఆ రోజున కొంచెం ఒళ్లు బద్ధకం చేసింది కాంతానికి కొంచెం జ్వరం తెప్పించి వేసింది పున్నమ్మ ఇది తెలిసి కోటిరెడ్డి కోపగించుకున్నాడు వెంటనే బస్తీనుంచి లేడీ డాక్టరును రప్పించి పరీక్ష చేయించాడు పదిరోజులే గడువున్నదని డాక్టరు చెప్పింది, పదిరోజులైన తరువాత అతి కష్టం మీద కాంతం మగబిడ్డను కన్నది పుర్రుల్లో తల్లికి జ్వరం వచ్చింది లేడీ డాక్టరు తల్లినీ బిడ్డనూ వేఱుచేయమన్నది నీళ్లు పోసుకుని వచ్చింది అచ్చాలు కాంతం నీలాడినమాడో రోజున తిరిగి పనిలో ప్రవేశించడం గ్రుడ్డిలో మెల్లయింది ఆ మూడు రోజులూ కాంతం మూసిన కన్ను తెఱవలేదు అప్పుడప్పుడు మాత్రం "కోరులేని పశువులు" అని పలవరించేది బిడ్డను అచ్చాలు కప్పెట్టి పక్కగదిలో ఉంచారు మూడోరోజున పక్కగదిలో బిడ్డ గుక్కపట్టి ఏడ్చింది పున్నమ్మ పోలేరమ్మకు కోడిపెట్టను పంపించింది కాంతానికి అమ్మలు నిండి పోటుపెట్టినయి మంత్రసాని బ్రెస్టు పంపుకో పాలుపిండేసి బాలబోసింది

అందమున్నరతిదంపతి ఆడదాని ప్రకృతి విలువ అని కోటిరెడ్డికి బాగాతెలుసు తల్లి ప్రేమ అనీ, పిల్లప్రేమ అనీ విజ్ఞేపజ్ఞే పేపాలు వేసి ముసలివాండ్ల మాటలువిని, ఊరికే బిడ్డలకు అయిన వేళా, కానివేళా పమలపెట్టి, ఇప్పటినుంచీ అమ్మల పొంకం పాడుపేసుకుంటే, మొదటి కాసుపుతోనే ముసిలి జాన్ని వేళావని తన జీవానికిబడి కాంతం తరువాత యావజ్జీవం ఏడుగుస్తుందని అతడు విచారించకుండా ఉండలేకపోయాడు

పుర్రుటింట్లోకి అచ్చాలు చీటీని తెచ్చి కాంతానికిచ్చింది

"కాంతం—ఈరోజున సుఖంగా ఉన్నావని లేడీ డాక్టరుగారు చెప్పారు చాలా సంతోషమయింది పిల్లవాడికి తల్లిపాలు పడవనీ పోతపాలతో బిడ్డను పెంచమనీ ఆమె సలహాఇచ్చింది అచ్చాలను పాపాయికి పాలిత్వడానికి ఏర్పాటుచేశాను నీ ఆరోగ్యం ముందుగా బాగుచేసుకో తరవాత సంగతి చూడవచ్చును వేయిముద్దులు"

నీ

"రెడ్డి"—

పిల్లవాడు అచ్చాలుకు ప్రాణంలింగ మయిపోయినాడు 24 గంటలూ అచ్చాలుతోనే కాలక్షేపంవాడికి ఎప్పుడోనికారుకు పోయి వస్తున్నప్పుడుకాని, భోజనాలు ముగించి వస్తున్నప్పుడుకాని కాంతం కోటిరెడ్డకు వాడు త్రోవలో అడ్డంగా తిటస్థపడితే,—బుగ్గగిల్లి

"ఏంరా, లచ్చా! బాగా ఉన్నావా" అనేవాడు రెడ్డి, (తండ్రిపేరే పెట్టాడు పిల్లవాడికి) విడ్డకోసం కాంతం చేతులుచాచేది పిల్లవాడు బెదిరి బెదిరి పులుకు పులుకునచూచి అచ్చాల ఒళ్ళికి పాఱిపోయేవాడు బలవంతంచేసి దగ్గఱకు లాక్కుంటే అచ్చాలు కేసి మొగంపెట్టి చేతులుచాచి భోరున ఏడ్చేవాడు "వెధవ కదరా" అని నవ్వుతూ రెడ్డి కాంతాన్ని లాక్కుని పోయేవాడు

అచ్చాలు ధర్మమా అని పిల్లవాడు ఇంతిలాగా తయారైనాడు రెడ్డిగారు పకపక నవ్వే, పకపకపడిచే, గిర్రు తిరిగే, రంగురంగుల, తీరుతీరుల బొమ్మ లెన్నో తెచ్చి ఇచ్చాడు అచ్చాలుకు కాని గత సుబ్బారాయుడు పట్టినవాడు ఊళ్ళో జరిగిన తీర్థానికి తీసుకువెళ్లి పండగ మూలాల క్రింద అమ్మగారిచ్చిన నాలుగణాలలో నించి అచ్చాలు కొనిపెట్టిన మట్టి పిచ్చిక తప్ప అచ్చాలు ఏ బొమ్మలూ ముట్టుకునేవాడు కాడు కడకు నిద్రలో కూడా దాన్ని గుట్టిగా పట్టుకుని విడిచిపెట్టేవాడు కాడు ఒకవేళ నిద్రలో ఉండగా అచ్చాలు దాన్ని తీసి గూటోపెడితే ఏ రాత్రివేళో ఉలిక్కిపడ్డట్టు లేచిఏడవటం ప్రారంభించేవాడు అపిచ్చికను చేతులో పెట్టేదాకా ఆపడుపు విడిచిపెట్టేవాడు కాడు దినమల్లా అచ్చాలు కార్యక్రమం అచ్చాలుతోనే ప్రొద్దున్నే పాలిచ్చి, పొడరద్ది, పెరాంబులేటరులో తోటలోనికి తీసుకునివెళ్లి, వాడితో ఆడుకుంటూ, కబుర్లు చెబుతూ ఆడిస్తూ, అదిఇది చూపిస్తూ రెండు గంటలు గడిపేసరికి ఆయనగారికి ఆకలింకలు వచ్చేవి ఒక్క అరగంటసేపు పసుకనిచ్చి, వేళకు నీళ్లుపోసి, మళ్లీ పాలిచ్చి రెండు గంటలకు పడుకోబెడితే తిరిగి అయిదింటికి గాని లేచేవాడు కాడు మధ్యాహ్నం పూట ఒకవేళ బద్ధకంచేసి పడుంటాల్సదానికి బుద్ధి చేసినా అచ్చాలు పిల్లవాడిమీద చేయివేసుకునే నిద్రపోయేది రాత్రిపూట అచ్చాలు పక్కలోనేకాని నిద్రపోయేవాడు కాడు అచ్చాలు

అచ్చాలు మొగుడు నాసులు పక్షవాతం వచ్చి మంచం పట్టిందగ్గఱ్ఱుంచి ఇంట్లో వాడి ముసిలితల్లికీ, వాడికీ, ఇంట్లో తంటి విడ్డకూ అంతా అచ్చాలు సంపాదనే ఆధారమనే సంగతి కోటిరెడ్డికి బాగాతెలుసు అందుకని వేదపుటుంబానికి సరిపడే రీతిగా అచ్చాలుకు ధారాళంగానే ఇస్తూ ఉండేవాడు నెలకీతం రూ 30/- లేకాక, నెల కొకసారి, అరబస్తా జొన్నలూ, ఒకపంచెకు రాగులూ కూడ కొనుస్తూ ఉండేవాడు కళ్లు కనపడకపోయినా ఆడపాదడపా నాసులు తల్లి తడువులాడు పంటూవచ్చి రెడ్డిగారి ఇంట్లో మిగిలితే అన్నం, లేకపోతే పచ్చడ్లో, పులుసో, తీసుకుపోయి కాలక్షేపంచేస్తూ ఉండేది

స్వంత విడ్డను మాచుకోడానికి అచ్చాలుకు అవకాశమే ఉండేది కాదు లచ్చుబాబు తోనే సరిపోయేది రోజంతా ఈ సంగతి కనిపెట్టి వారాని కొకసారి అచ్చాలుకు ఇంటికి వెళ్లడానికి సెలవుఇచ్చాడు కోటిరెడ్డి సెలవురోజున పెందలాడే పనిచేసి పిల్లవాడికి ఒళ్లుకడిగి పాలిచ్చి, కాంతానికి ఒప్పచెప్పి, అచ్చాలు ఇంటికి వెళ్లేది

సుమ్మంలో కాలుపెట్టడమే తడువుగా నాసులు మంచంలోనించే

"ఎందుకొచ్చావే అంకుముండా! అరాజభవనంలోనే ఉంటే తీరిపోయేదిగా! ఇక్కడ మొగుడేమైనాడో, పిల్లపుంకేమైనాడో, అత్తముండేమైందో, నీకేమైనా తెలుస్తున్నదిటే? కాజభోగం వెలిగిస్తున్నావు రాజభోగం! పక్కలిరగేస్తాను ఒళ్లు మజాయించిందిలే, వస్తమంచంలోనించి లేవనీ! నీభరతం పట్టకపోతే నాపేరు నాసులుకాదు—అంకుముండా" అని తొమ్మిదో అట్టం పాఠాయణ చేసేవాడు

"ఎందుకురా, నాగిగా! దాన్ని అలా తిడతావు? అదే లేకపోతే నీ పుప్పకిటికీ, యీసంసారం స్థితికీ, మనబతుకేమై యేదో తెలిసేది నోరుయూసుకున పడుండు కళ్ల నీళ్ళు పెడతానెందుకే వాడిమాటలు కొత్త బిలేపే" అని ముసలిది కొడుకును చివాట్లుపెట్టి కోడల్ని ఓదార్చి ఒక్కసారంలాగా ఉన్న ఆపసిబిడ్డను అచ్చాలుకు అందిచ్చేది తన దరిద్రానికి కళ్ళనీళ్లుగారుస్తూ పసిబిడ్డను తొమ్మిదో కర్దుకొని చన్నుపడు పడుచోటే రోజూ నీళ్ళు కలిపిన పలచటిగంజి తాగడం అలవాటైన అబిడ్డ తల్లి తొమ్మిదులనుండి పాలు పిల్లపడంచేత గాలి ఉక్కిరి బిక్కిరై కుక్కపట్టి ఏడ్చేవాడు ఎంత తంటాలు పడినా పాయంత్రందాకా గిలగిల కొట్టికొని, గింజుకుని భోరునపోరు పెట్టడం దప్ప ఆపిల్లవాడు అచ్చాలు తొమ్మిదు మూతికిగూడా అంటించుకునే వాడుకాడు అచ్చాలుకు దుఃఖం వచ్చేది

"ఇదిగోడరా! మళ్ళా పిరగేస్తాను ప్రొద్దున్నించి ఒకటే రోద, ఒళ్లుమండాయింది తన్నుకుంటున్నావు! పెద్దమడా లెక్కేస్తాను మంచంలోనించిలేవనీ" అంటూ ఉండేవాడు నాసులు అచ్చాలుకు కళ్ల నీళ్లుగారేవి బాగా ఉన్నప్పుడు నాసులు మంచి ఝాంకారం కలమనిషి రెడ్డిగారి కమతంలో, తాను పెద్దపాలికాపుగా పని చేస్తున్నప్పుడు, కోతల తిరుగంబస్తే, ఒక్క చేతికింద నాలుగువందలమంది కూలీల్లో ఆపోతెద్దులాగా ఆంకేసేస్తూ గజగజలాడించిన కథలన్నీ కలలుగంటూ ఉంటాడు నాసులు ఇప్పుడు గూడా, మంచంలోనుండి, ఇరుసుపట్టిన గుడ్డలే

కుష్టాన్ని చేతుల్లోకి తీసుకొని ముసిలిది పమ్మరెంకన్న స్వేచ్ఛలుగా పనితనంచూసి చేసియిచ్చిన ఖండకొమ్ము చెంబులో కంజి నీళ్లు కలిపి తెచ్చేది మట్టి కొమ్ముచెంబును చూడగానే గంపెడాత్రంతో ముసిలమ్మ చేతుల్లో ఉండగానే దాన్ని చేతులుచాచి పట్టుకుని కోటి దగ్గఱకు లాక్కునేవాడు కుష్టాడు అచ్చాలు గుండె తెలుపయ్యేది

ఒకవాడు ముసిలిది కాసేవిధంగా ఆ మట్టికొమ్ము చెంబును సంపాదించింది అచ్చాలుకు చెప్పనక్కర్లేదు నాసుకాలు బాగా ఉన్న రోజుల్లో రెడ్డిగారి మొక్కజొన్న చేలో కాపలాగాస్తుంటే ఒక కొంగ్రాసు గ్రామ సేవాదళం ఆ పుంతను బడిపోతూ జొన్న కండెలను చూడడమూ నూకాలును ఖరీదుకు అడగడమూ జరిగింది కానీకి ఒకటి అని చేరం కుదిరిం తర్వాత, 14 కండెలూ విజేచి వాలంటీర్లకు ఇచ్చాడు నూకాలు తీరాఅందరిదగ్గఱాడబ్బులు పోగుకే 0-8 0 మాత్రమే తేలినయి అదిఇచ్చి తిరిగి ఆ ఊరు వచ్చినప్పుడు తక్కిన రెండు కానులూ ఇవ్వడానికి ఒప్పందం చేసుకుని వెళ్లిపోయిందా దళం రెండేండ్లయినా ఇప్పటిదాకా ఆ దళము తిరిగి ఈ ఊరు రానూలేదు నూకాలుకు బాకీ రెండు కానులూ తుట్టనూలేదు జ్ఞాపకం వచ్చినప్పుడల్లా!

"దగుల్బాజీ నా దగుల్ - రెండు కానులు ఎగనీ ఏ ముఖం పెట్టుకుని వస్తాడు నా ముందుకు! మళ్ళా పిరగేస్తాను మళ్ళీ ఓట్లకోసం రాడూ ఇప్పుడు!— మంచం లోంచి లేవనీ- చూపిస్తా నా తడాఖా" అంటుంటాడు నూకాలు

కాని కాను పనిమీద పొరుగూరికిపోయి ఉండగా ఆ వాలంటీర్లువచ్చి రెండుకానులూ ఇచ్చారనికానీ, ముసిలమ్మ అబ్బురంగా వాటిని మోసుకునిపోయి పమ్మ రెంకన్న చేతికిచ్చి పుట్టబోయే నూకాలు బిడ్డకు పని తనంగా పూలూ, లకలూ, చెక్కిరంగులు వేసిన మట్టికొమ్ముచెంబును చేయించుకొని వచ్చిందని కానీ నూకాల కేం తెలుసూ? వాడికోటికి ఆడికి ముసిలి దీ సంగతి అతనికి చెప్పనైనా లేదాయె

ఇప్పుడు కుష్టాడు నీళ్లు కలిపిన కంజి కాకాని కొదురువైన దామట్టి కొమ్ము చెంబే అచ్చాలుకు మాత్రం ఆ చెంబునూ, సరంలాంటి తన కుష్టాన్ని పాలునిండి కాడపెట్టే తొమ్ములనూ, తలచుకున్నప్పుడల్లా "కన్నతల్లి మాత్రానే తల్లితనము కోడాని కెవరికీ పిల్లేదు పోషించే నుట్టికొమ్ము చెంబూ నా బిడ్డకుతల్లే బ్రతికి ఉన్నంత కాలమూ అతన్ని మోసే నేలమట్టిమీదా బాడికి తల్లే" అనుకుంటూ ఏడ్చేది ఊరడిల్లేది కూడా ఇంతలోకి తెల్లవారేది పోట్లు పెడుతూన్న తొమ్ములను బిగపట్టుకుని రెడ్డిగారింటికి గబగబా వెళ్ళిపోయేది అచ్చాలు

అక్కడ రోజల్లా పాలుతేక ఏడుస్తూన్న లచ్చుబాబును పట్టుకోవడానికి కూడా ఆసాధ్యమయ్యేది కాంతానికి ఇంకోపాలు తాగేవాడు కాదు వెధవ అయినా అంత అలవాటు ఉండకూడదు కూడానూ ఒక్కరోజూ అచ్చాలుతేకపోతేఅసలాపైపోవాలా ఏమిటికి? వెధవముంకుతవం కాకపోతే - అప్పుడప్పుడు రెండు అంటిస్తూఉండేదికూడా అచ్చాలుకు సెలవైతే అయింటో అందుకికి పిడిమూలాన జాగారమేనాయె ఏడోపుట్టి మునిగిపోయి పట్టు సరిగ్గాసమయానికి, రాత్రి 3 గంటలవేళ నీవంగిలాగా లేచి కూర్చుని ఆగుకొన్నక్కరాం లంకించుకునేవాడు కాంతం వినిపించుకుని లేచివచ్చి రెండుకొట్లు కొడితే పసులుతూ పసులుతూ బోర్లాపడుకుని కళ్ళుతెఱచుకునే పొద్దాకేవాడు ఆమప్తిమట్టిపిచ్చిక సంగతి కాంతానికి తెలిసి అఘోరించుదాయె ఆరోజంతా వెధవ లచ్చుబాబుకు నిద్రుపబాపమే

ప్రొద్దున్నే అచ్చాలు రాగానే ఒక్కదూకుడూ! బల్లిలాగా పొట్టకు కఱచుకొని పాటమని ఏడ్చేవాడు ఆ ఏడ్పులో లచ్చుబాబుకు రాత్రితగిలిన దెబ్బలూ, చీవాట్లూ, అచ్చాలుకు స్పష్టంగా గోచరించేవి

"మానాన్నే! నే చచ్చి పోయానురా! నాతండ్రిగదరా! నిన్నెవరు కొట్టేరే! నాబాబుగదరా! నేకొడ్డుకూడా వెళ్ళనూగా ఇక" అంటూ బుజ్జగిస్తూ, ఏదో ఒకమూల విడ్డ తలమీదకి పైటచెంగు లాగుకొని కూర్చునేది ఆకలితో వకవకలాడే ఆవెధవ ఆత్రంతో జాబుకజాబుకుమని అచ్చాలు తొమ్ముల సొప్పులు తీరేలాగా, తవకడుపునింపేలాగా, పాలన్నీ తాగేసేదు వాడిసుండ్రని పిజ్జలు నిమురుతూ అరమోడ్పు కనులతో, మనసులో తన ఒక్కవరంలాంటి పుట్టాణ్ణి భావించుకుంటూ లచ్చుబాబు పెదవుల స్పర్శనూ, పట్టునూ అనుభవిస్తూ, మనస్సులో అణగి ఉన్న ప్రేమధారను కన్నబాబుకూ, తొమ్ములోని పాలధారలను లచ్చుబాబుకూ ఇస్తూ తన్మయత్వంలో మునిగికూర్చు నేది అచ్చాలు

4

ఊళ్ళోకి అమ్మవారు వచ్చిపడింది మళూచికాలు ముమ్మరంగా ఉన్నాయి తూయేదు ఒక తీర తీస్తానని గ్రామదేవత తన భక్తురాండ్రయిన అందఱు ముసలమ్మలకూ నోటీసు లిచ్చేసింది ఊళ్ళోపుఘటాలు కాపిట్లు, రుంజల మోతలు, తేళల బాజాకాకాలు, చాలా అధికంగా ఉన్నాయి తల్లుల గుండెల్లో కాళ్లు పడినయి ఊడలు వేలాడుతున్ని మజ్జిచెట్లను చూచినా, గుంయిమంటూ ఊరిమధ్యనే ఉన్న పాడుబావిలో చూసినా, పెద్దురు కడుక్కట్టిన ఏటలు వతేళ అమ్మవారి గుడి ముందఱ కొయ్యమొద్దును చూసినా ఎక్కడ బడితే అక్కడ అమ్మవారు నోరు తెఱచుకొని జడలు విరబోసుకుని పొత్కారిస్తున్నట్లే ఉంది చీకటి పడితే పిల్లలను తల్లులు బిడ్డల్లోకి పోనీయడంలేదు పెద్దవాళ్లకే గుండె కుడలుగా ఉంటే పిల్లల సంగతి చెప్పాలా!

కోటిరెడ్డి హెల్తు డిపార్టుమెంటు వాళ్లకు కబురంపాడు వాళ్లు వచ్చి ఊళ్ళో పిన్నలకూ పెద్దలకూ ఒక విడత ఆ మూలనుంచి తీ మూలకు నూదిపోట్లు పొడిచి వెళ్లిపోయారు అమ్మవారి ఆగ్రహం మాత్రం తగ్గలేదు

లచ్చుబాబుకూ, అచ్చాలుకూ, కొడుకుకూ, ఒక్కసారే అమ్మవారు చూపింది

అచ్చాల ప్రాణానికి కడ్డుకత్తెర పోయింది ఇంటి దగ్గఱ కన్నబిడ్డనూ, రెడ్డిగారింట్లో లచ్చుబాబునూ సంరక్షించుకోలేక కాళ్లు నిలగ కొట్టుకుంటున్నదీ జబ్బుగా పున్న బిడ్డ దగ్గఱకు పోవాలని కాంతం మనసు రెపరెపలాడింది

"అది మహామృత్యువే నీకడుపుడకా! ఆరోగం నిన్నంటుకుందా అంటే జాలిజానికి బడి ఏడుస్తావు అచ్చాలున్నంతసేపూ లచ్చిగాడి కేమీఖరవాలేదు అక్కడికి వెళ్లకు" అని కఠినంగా శాసించాడు కోటిరెడ్డి

ఔను! పోట్టకం పడ్డ మొగుడేగా తన అక్కరకొన్ని చీదరించుకుని, తన బాధ భోగందాన్ని ఉంచుకున్నాడు రోగం వల్ల భయం, బిడ్డమీద మమకారం, భర్తమీద ఆసక్తి, అందమీద ఆసక్తి, వీటిమధ్యన చిక్కుకున్నతల్లి ఇలా గింజాలాడు పంటుంటే

అక్కడ రోజూ పాలిచ్చిన బంధం సలుపుకోలేక, పగలూ రాత్రీ కంటను పత్తేసుకుని, పిల్లవాడి ప్రక్కనే కూర్చుని తగలు విసురుతూ దూది పత్తులతో పాలుపోసి కోడతడుపుతూ, ఎప్పుడు లేస్తాడా, ఎప్పుడు కళ్లు తెరుస్తాడా నాబిడ్డ అని కంగారు పడుతున్నది అచ్చాలు

ఆయింటికీ, యీయింటికీ పడుచు అచ్చాలు పడుతున్న అవస్థనుగుర్తించి కనికరించిరెడ్డి ఆమె బిడ్డనుకూడా తన ఇంటికే తెచ్చుకోమన్నాడు

"వాడి బాధను ఎక్కడైతేమాత్రం నేనేం తప్పించగలను బాబూ! మా అత్తమ్మ జాణ్ణి శ్రద్ధగానే చూస్తున్నది చిన్నబాబుగారికి లేవు అమవాస్కై గడిచింది ప్రజల్లో బడ్డట్టే అందాకా నేను ఇంటికి పోనుబాబూ, ఇక్కడే కనిపెట్టుకుని ఉంటా" నన్నది అచ్చాలు ఇక్కడకు తెచ్చినా తనకు కష్టమెక్కువ కావడమేదప్ప తనమాలిమిలేని కారణాన తనబిడ్డకు మాత్రం ఏమీ సుఖముండబోదని అచ్చాలుకు తెలుసు

మనుమడికి అమ్మవారు ముమ్మరంకావడం చూచి పున్నమ్మ పొలంనుంచి మంచి క్రొవ్విన ఏటను తెప్పించింది గారెలు, బూరెలు వండించి, చిక్కటి పెఱుగన్నం కలిపించి నైవేద్యం చేయించి, కోడలనూ, అచ్చాలునూ వెంటబెట్టుకుని అమ్మవారిగుడికి వెళ్లింది వేపమండలు, జంబూరాలు, పసుపు, తెందవాలు, రుంజలు, వీరణాలు, ఘనుత్తి ముద్దలు, పెద్దట్టి కొలవలు, కుంకుమ పెట్టుట్లు, అఱుపులు, పెడబొబ్బలు, కల్లుముంతలు, వెక్కిరింతలు, ఓ ఒకటేమిటి, కొట్టి కోలాహలంగా ఉన్నది జాతర జాతరకు పున్నమ్మగారి చదివింపు రూ 25/-లు

అందఱూ తప్పకుని ముసలమ్మగారికి దాసిచ్చారు అర్చకుడు ప్రత్యేకంగా వచ్చి పసుపూ, కుంకుమ పళ్లెములూ, కొనుకలూ, నైవేద్యమూ, స్వయంగా అందుకున్నాడు పంబలు, రుంజలు, తప్పెట్లు పెట్లుక మోగుతున్నాయి వీరణాలు బుర్ర బుర్రుమని కాటరేగుతున్నాయి దప్పులుడబడబలాడుతున్నాయి ఏట మూడుసార్లు తలకాయ ఆడించుకుంటూ గుడి చుట్టూ ప్రదక్షిణం తిరిగింది అర్చకుడు అమ్మవారి పాదాలకు అతి దగ్గఱగా ఉండే పసుపూ కుంకుమా తెచ్చి ఏట మొగానికి అలంకరించాడు కసాయివాడి కత్తికసుక్కున్నది 'బే' అని ఆర్తధ్వనిచేసి జాబుక ఒకవైపుకు పడంవాలి ఉండగానే విగుసుకుపోయిన ఏట తలకాయ తెల్లగ్రుడ్లేసి కొట్టుకోడం మానేసింది

పున్నమ్మకు ఆవేశం వచ్చింది ఆపపోలు పడుతూ పనక్కు నిలుచుకు పడిపోయింది అచ్చాలూ కాంతం కంగారుపడ్డారు రుంజలు రెగినయి; తప్పెట్లు పడదడలాడినయి, వీరణాలు భోరుమన్నయి; రుంజలు పటపట మంటున్నయి-పున్నమ్మకు శివమెత్తి అమ్మవారు పూనింది

"అల్లల్లల్ల - హా - పాపిష్టి కాంతం. బిడ్డకు పాలియ్యవూ - నేనెత్తుకుపోతా - అల్లల్లల్ల - హా - అచ్చాలుముండా - రెడ్డిల్లు

(4 వ పేజి చూడుడు)

స్పెన్సర్వారి

సూతింగ్

ఆరోగ్యసూత్రములు తమవద్దనున్నవి
కడుపారు వేయుఱుదెన్నిన
మంచి శుచికరమైనన్ని
స్వీట్లు తన్నులలో దొరకును.



బాబు కన్ఫెక్షనరీ
26, ముత్యాల్ ముదలంపేట,
చాకలిపేట, మద్రాసు.

ఉత్తర ప్రత్యుత్తరములు ఇంగ్లీషులోనే వుండవలెను.

ఫోన్: 3922

MARGO SOAP
The Genuine
NEEM OIL SOAP

మార్గో సోప్

ఇది ప్రత్యేకపద్ధతిలో వాసనలేని వేపనూనె నుండి తయారుచేయబడినది దాని మరుగు వేద దీర్ఘ విక్రమములను పోగొట్టి దర్మరంధ్రము లోనికి చొచ్చుకొనిపోయి దర్మమును పూర్తిగా శుభ్రపరచును మంచి సువాసన కలది అతి మన్నికమైన దర్మమునకుగూడ విరపాయమైనది.

A CALCHEMICO PRODUCT

మద్రాసుఆఫీసు: 5/149 బ్రాడ్వే మద్రాసు

బ్రంకో. మదరాసు.

(బహిష్కం) ఏ హేతువువలన అగిపోయినను విరపాయమైన ఐదు ప్రక్రియ (గవర్నమెంటు రిజిస్టరు) పేటెంటినట్లో ఒక్కరోజులో తిరిగి యథావకారము మొదలుపెట్టును రు 700 వంతాలు విరోధమునకు వర్తితి తాత్కాలికము రూ 4/ ఎలకాంమ రూ 7 8 0 వి వి అడ్రాసు 14.

(ఒరుబీజము) పిల్ల కాయ వాపు మూలకాలు ఒక బీజము వాతరోగము వి. హెచ్ అయిర్‌తో వి ఎవి వివారి వడదాను మొదలగునవి వొప్పు వాపు క్రమపోవును రు 4 లోనికి మ దు రూ 3

KAVIRAJ R N CHAKRAVARTY (A P)
BHAWANIPORE — CALCUTTA 2.
స్టాకిస్టులు: మెస్సర్సు మిల్లర్ అండ్ మిల్లర్
157 బ్రాడ్వే మద్రాసు

కాశ్మీర్
అన్నిదగులకు అమోఘమైనది
గీజా & కో, రాజమండ్రి

గనోక్వెల్
అన్నిసెగలకు గంటలలోగుణము
ఈశ్వర ఫార్మసీ, రాజమండ్రి.

గుజ్జనగూళ్లు

"బా!"

భమిడిపాటి పద్మనాభమూర్తి

పూర్వము ఒక గ్రామములో సోమయ్య అను టక్కరి ఉండెడివాడు. వాడు ప్రతి వారి వద్దనూ అప్పు తీసుకొనెడి వాడే కాని తిరిగి తీర్చెడివాడు కాడు. అందువలన ఒకసారి అప్పులిచ్చిన వారు మరి ఇచ్చెడివారు కారు. సోమయ్యకు ఒకవాడు డబ్బు కావలసి వచ్చెను. కాని యిచ్చువారెవ్వరు?

చివరకు సోమయ్య ఒక వర్తకుని వద్దకు పోయి డబ్బు బదులడిగెను. ఎక్కువ వడ్డీ నిచ్చెదనని ఆశపెట్టెను. ఇతడు చాలమంది వద్ద ధన మప్పుతీసుకుని తీర్చలేదని తెలిసియు, వారికి తిరిగి పుచ్చుకొనుట తెలియదని అనుకొనెను. పిదుకు వారెందుకు తిరిగి యివ్వడో చూచెదనని తలచి తాను గర్వించెను. ఎక్కువ వడ్డీ వచ్చునను ఆశచే ధనమిచ్చెను.

సొమ్ము చెల్లించవలసిన గడువు దగ్గరపడెను. వర్తకుడు సోమయ్య వద్దకు పోయి సొమ్ము ఇమ్మనెను. సోమయ్య యిచ్చెదనని కాలయాపనచేయుచుండెను. తమ పనులు కోరుచుండెను. ఈవిధముగా గడపుచుండెనే గాని తీసుకున్న సొమ్ము తిరిగి యివ్వలేదు. తాను అనుకున్నట్లు ధనముచేతికి అందలేదని వర్తకుడు కోర్టులో దావా పడవేసెను.

ఈవార్త విన గానే సోమయ్య తన నేమి అపాయము సంభవించునో యని భయపడెను. ఆలోచించెను; చివరకు ఒక వకీలును సలహా యడుగుటకు బయలుదేరెను.

సలహాయడుగుటకు వెళ్లిన ప్లీడరు సోమయ్యకు తగినవాడు "నిమ్ము నైదు నుండి తప్పించిన జాతేమి యిచ్చెదవు" నేను నీ కేసు గురించి చాల కష్టపడవలెను అందుచేత నే ముందు నిర్ణయింపు" మనెను. సోమయ్య వందరూపాయల నిచ్చెదననెను. కేసు విచారణకోజు వచ్చి కలియమనెను.

విచారణకోజు వచ్చెను. సోమయ్య వకీలును కలిసెను. "నీది చాలా కష్టమైన కేసు. నేను చెప్పినట్లు నీవు చేసినచో నీవు కేసు నుండి తప్పించుకోగలవు. జడ్జీగారు ఏప్రశ్న వేసినను "బా!" మని అరుపుమనెను. అట్లే చేసెదనని సోమయ్య చెప్పెను.

కొంతసేపటికి సోమయ్య, వకీలు జడ్జీగారి ముందర హాజరైరి. "నీవు ఈ వర్తకునికి బాకీయున్నావా" అని జడ్జీగారడిగిరి. "బా" మని సోమయ్య అరచెను. "నేను చిన్న ప్రశ్న అడుగుతున్నాను తిన్నగా జవాబు చెప్పుమని" జడ్జీగారనిరి. మరల సోమయ్య "బా" మని అరచెను. ఇట్లు చాల సేపయ్యెను. "ఈవర్తి వెధవకు అప్పిచ్చుట అసంభవమని నేను కొట్టివేసితి"

కోర్టునుండి పైకి వచ్చి ప్లీడరు తన ఫీజును యిమ్మని సోమయ్యనడిగెను. సోమయ్య "బా" మనెను. "నీ బింకా కోర్టులో లేవు నీ కేసు గెలిచింది. నాఫీజు యిమ్మని" అడిగెను. సోమయ్య "బా" మనెను. విసుగెత్తి ప్లీడరు వెళ్లిపోయెను. అట్లు సోమయ్య దమ్మిడికూడా ఖర్చుకాకుండ క్లీడరుకుకూడ టోపీ వేసెను.

పాపాయి-రూపాయి

(3-వ పేజీ తరువాయి)

మంటగి - పొలిచ్చే మిషతో - తల్లికి బిడ్డకూ - కాకుండా చేస్తావూ - నీయిల్లు కూలుస్తా - హా - నీబిడ్డను మింగేస్తా - హా నీమొగుణ్ణి నమిలేస్తా - హా అల్లల్లల్ల" అచ్చాలు గడగడ లాడిపోయింది.

"అమ్మతల్లీ! అమ్మతల్లీ! బుద్ధి! బుద్ధి! నాబిడ్డను వాకియ్యితల్లోయి- గంజన్నా తాగి బతుకుతాడు నా మొనుణ్ణి వాకియ్యితల్లోయి- కాపట్లో పెట్టితిప్పుతుంటాను పన్నన్నాయం చెయ్యకమ్మాయి" అని ఏడ్చింది- లబలబ లాడింది.

కత్తివాటుకు సెత్తురుచుక్కైనా లేకుండా పోయింది కొంతముఖం-

"అపరాధంతల్లీ! తుమించు-నా బిడ్డను నేనుపాకుతుంటాను" అని లెంపలు వేసుకుంది ఇంతలో ముసిలమ్మకు గగ్గిలంపొగా ధూపం, దీపంచూపించేసరికి అవిడ తేరుకుంది ఆమెను తీసుకుని యింటి ముఖం పట్టారు అందరూ

పాపందారిలోనే అత్తమ్మలబలబలాడుతూ అచ్చాలును వెదుక్కుంటూ వచ్చింది

"ఇంతేముంజే! అచ్చాలుతల్లీ! కొంప మునిగింజే! కాపే" అని లబో లబోమని కోడల్ని లాక్కునివెళ్ళడమే తడవుగా—

ఈ వైపునుంచి రెడ్డిగారి పెద్దపాలికాపు అతికంగారుతో పరిగెత్తుకుంటూవచ్చి

"అమ్మగారూ మిమ్మలను ఉన్నపాళంగా తోడుకునిరమ్మని అయ్యగారు సన్నంపించారు" అనడంతోనే గుండెపగిలిపోయింది కొంతానికి

"నీవుఅత్తిగారిని వెనకనుంచి నెమ్మదిగా తీసుకునిరా" అనిఒప్పజెప్పి కొంతంపరుగు పరుగున ఇల్లుచేరుకుంది

లచ్చుబాబు గుటగుట మంటున్నాడు ఇన్నాళ్ళుగా ఆడుకుంటున్న మట్టిపిచ్చిక బొమ్మను గట్టిగాచేత్తో పట్టుకునేవున్నాడింకా కొంతాన్ని చూచి అదివరకు తెరుచుకుని వున్న కళ్ళుమూసుకున్నాడు లచ్చుబాబు

"అయ్యో, నాతండ్రీ" అని చేతుల్లోకి తీసుకుంది పాపను కొంతం పాప చిన్నదగ్గ దగ్గాడు వేలాడుతున్న చేతిలోనిమట్టిపిచ్చిక గచ్చుపేలమీద పడి ముక్క ముక్కలై పోయింది

అక్కడ అచ్చాలింటికి పోయేసరికి కన్న పాప చాలా అయాసపడుతున్నాడు దగ్గుతీసుకున్నది గొంతులోనించి పెగిలిరాని ధ్వనితోయేడవలేక ఏడవలేక సన్నగా ఏడ్చాడు అమ్మనోట్లో పెట్టింది చలనం లేకుండా పెదవులు కదపకుండా అలాగే ఉండిపోయాడు అత్తమ్మ మట్టి బొమ్మలో కొంచెం నీళ్లుకలిపిన గంజి తెచ్చి ఇచ్చింది అచ్చాలు దాన్ని చేత్తో తీసుకుని పట్టింది రెండు సుక్కలు తాగాడు తుడ్డాడు మూడో సుక్కకు పొలమారింది వెంటను పక్కనే ఉంచి బిడ్డను పట్టుకుంటున్నది అచ్చాలు ఇంతలోటప్పమన్నట్టుగా చప్పుడైంది

అటు చూస్తే ఒక వికట మూలకాకి పిల్లవాడి చెంబు నెత్తుకుపోయి మొండి గోడమీదపెట్టుకుని పొడుస్తూ జాఱవిడిచే సరికి క్రింద పన్నెకలుమీద పడింది బద్దలైపోయింది

"అయ్యో! నాదాతా" అని అచ్చాలు ఇటు బిడ్డవైపు చూచేసరికి వాడు కొయ్యై ఊరుకున్నాడు

"బ్రతికి ఉన్నప్పుడు ఆడించడానికి గానీ, లాలించడానికిగానీ ఉపయోగించని నీ తల్లి చేతులు నిన్నిప్పుడు వల్లకాటికి ఒప్పగించడానికైనా పనికొస్తున్నయిలే నాతండ్రీ!

రూపాయలకోసం పాపాయి కోటిదగ్గఱ పొలమ్ముకున్న పాపిష్టి తల్లికి ఇంతకన్నా శాస్తి ఏం కావాలి?" అంటూ అచ్చాలు పెద్దపెట్టున వాపోయింది

37

పట్టాకత్తి చేతో బుచ్చుకొని బూర్జాన్ పర్వతంమీది, పొదపొదా గాలించుతున్న దిగులన్ యువ్వపు విగువున రేఖలు తీరిన కండరాలతో, దంతవర్ణంలో మెరిసిగలదుతూ ఉంటే ఆపడుచు దాని తార్ తార్ దేహం, పర్వతిపుదుమ్ము కొట్టుకుని పండిన జీడిమామిడివర్ణంలో విచిత్రంగా కనుపించుతోంది చిరిచెమట బట్టిన ఆదేహంమీద నీరెండపడి తళతళ లాడుతోంది

జడలు గట్టిన తలకట్టు ముఖం మీదికి కొండిళగా వెట్టివుంది దుమ్ము గొట్టుకుని కాషాయవర్ణంలో వున్న ఆకొండిళగలో అటునుంచి యిటూ, ఇటునుంచి అటూ రెండు చిన్ని చిన్ని బాటలు (చురిలెలు) గుచ్చివున్నయ్ సానబట్టిన వాటి మెరుపులు ఆ స్త్రీ సుడుదుమిదికి రెండువైపులా రెండుచంద్రవంకలుగా పాటమరించి ధగధగలాడుతున్నయ్ మెలిచుట్టూ పడులుగా వ్రేలాడుతున్న చిన్ని ఎలుగుచర్మపు పాపడా మిసపాఅస్త్రి అవయవాలమీద మరొక అచ్ఛాదనేమీ లేదు తాను మానవజీవినని, తనకు మానవ దేహం వున్నదని-ఇలాంటి అభిప్రాయమే కూలన్‌కు ఉన్నట్టు, కనుపించదు ఆ పొదల్లోని మృగాలలో ఒక మృగంగా తానూ సంచరించుతున్నది మనస్సులో ఏదో ఒకేఒక మహా వేళం-దేనికోసరం? ఒక మహాన్వేషణ ఆశలికొన్న ఆడపులిలా, పొదలచుట్టూ గోతాడుతూ గుప్పున గుప్పున పొదల్లో జొరబడేటప్పుడు తన దేహానికి ముళ్లు గ్రుచ్చుకుంటాయేమోనన్న ఆలోచనలేదు పొదల్లోవున్న మృగాలు తన్ను చూసి గర్జించగానే, తానూ వాటికంటే భీభత్సంగా గర్జించి కూడలగొడుతున్నది అవి కళ్లు పెద్దవిచేసి తనవంక దార్ఢ్యంగా ఉరిమిచూస్తే, తానూ అంతకంటే కఠోరంగా వాటివంక చూసి వాటి మేధస్సులను స్తంభింప జేస్తున్నది అధవా యేమృగమైనా మొండికత్తి మీదికి లంఘించితే చేతిలోవున్న పట్టాకత్తితో దానితలను కసాల్న తెగవేసి మరో పొదవేపుకు పరుగుస్తోంది.

అంతూపొంతూలేని ఈ నిరంతరాన్వేషణ సెలల తరబడిగా సాగుతున్నది ఆ అన్వేషణ దీక్షను గమనించితే, తన జీవితాన్వేషణ కూడ అ కొండకొనలలో ఎక్కడో పొరవేసుకుని, దానికోసం మహా వ్యధతో పెదుకులాడుకొంటున్న అభాగ్యురాలుగా కనుపించుతోంది

ఇలా ఉదయంనుంచి సాయంత్రం వరకూ పెదికి పెదికి, జంతువులతో పోరాడిపోరాడి దేహంబాగా అలసిపోయింది బాగా ఆకలి కూడా వేసింది తాను తెగనరికిన ఒక ఎలుగుబంటి కళేబరంనుంచి ఒకచట్టను తెగనరుక్కుని చేత్తోబుచ్చుకుని, చేరువలోవున్న చిన్న కొండకొలను ఒడ్డుకు చేరుకుంది కొలనుగట్టునవున్న ఒక చెట్టుక్రింద కూర్చుని ఆ పచ్చిమాంసాన్ని, అదేప్రకారం పీక్కుతింటున్నది ఆ దృశ్యాన్ని చూస్తే మానవాకారంలోవున్నా, కూలన్ను మానవజాతిగా యెవ్వరూ అంగీకరించటానికి వీలుండదు రక్తం ఓడిపోతున్న ఆ పచ్చిమాంసపు కండలను కూలన్‌సములుతున్న పద్ధతి, మానవ నాగరికతకు విరుద్ధమైందిగా వుంది

మానవులూ హత్యలు చేస్తారు, జీవాల్ని చంపుతారు; మాంసం తింటారు, రక్తంతాగుతారు కాని అలా తినటంలోనూ, తాగటంలోనూ మానవుడు అనుసరించే పద్ధతులలో నాజూకుతనముంటుంది దాట్లో మానవ నాగరికత ప్రతిబింబించుతూ వుంటుంది మానవుడు జంతువులను చంపితే నలుగురిలోనూ బహిరంగంగా బజారుమీద చంపడు హత్యలు చెయ్యటానికి రహస్య ప్రదేశాలూ, రహస్య పద్ధతులూ వుంటై ఆ మాంసాన్ని తీసుకువచ్చి, వంట బాగా చేతైన నాకర్ల చేత వంటశాలలో రహస్యంగా వండించుతారు బయటికి వ్యాపించకుండా దాచిన చెక్కలాలింపులు వగైరా పెట్టించి ఘుమఘుమలాడేలా చేయించుతారు దాంతో మన అందరికీ విందుచేస్తారు దాన్ని మనం వెండికత్తులతోకోసి, వెండిపోర్కులతో అందుకుని ఒక్కముక్కే నాజూగ్గా తింటాం మధ్యమధ్య మూతికి మకిలి అంటకుండా సెంటురాచిన చేతిరుమాలుతో తుడుచుకుంటూ వుంటాం మనుషుల దినుసులతో పేల్చిన ఆ పదార్థాన్ని తింటున్నప్పుడు, అది జీవజంతువుల మాంసపు కండలనే విషయం మనకు స్ఫురణకేరాదు రక్తాలుపీల్చే పద్ధతిలోకూడా లేకవుంది మానవరక్తాన్నికూడా తాగితే తాగొచ్చు, కాని మనం పచ్చిరక్తాన్ని తాగం దాన్ని బాగా వడకాచి, ఏ ద్రాక్షపండంగానోమార్చి, దాల్లో సోడా, విస్కీ వగైరా కలుపుకుని ఫ్రాస్కర్స్‌తో కొద్ది కొద్దిగా జాజ్జాగ్గా పీలుస్తాం

ఈ మానవ నాగరికతా పద్ధతులకూ, కూలన్ మృగపద్ధతులకూ సంబంధమేమిటికి

కొంతసేపు అలా పీక్కుతిని, ప్రాణం విసిగి దాన్ని అక్కడవారేసి హుంకారాలతో తుప కొలనులోకి దిగి నీటిమీదికి వంగి కడుపునిండా నీళ్లుపీల్చుకుంది తిరిగి గట్టుమీదికి వచ్చి ఆచెట్టుక్రింద బోర్లగా పడుకుని ఇటూ అటూ మెసులుతూ మత్తుగా పడుకుని విశ్రాంతి తీసుకుంటున్నది

కొంచెం మూగన్నుగా నిద్రబట్టబోతున్నది ఇంతలో పెద్దపెట్టున ఆ అరణ్యమంతా కల్లోలంగా మృగాల అరుపులు వినిపించై ఉత్తరపు వైపు కొండకోపు నుంచి దొరలో పరవళ్లు తున్నట్టు మృగాలన్నీ దక్షిణానికి కంగారుగా పరుగెత్తుకు వస్తున్నయ్

కూలన్ కొలను గట్టువలేచి నిల్చు ఉత్తరపు వేపుకొండకోపుమీదికి పరకాయించి చూచింది జంతువులు పరుగెత్తుకు రావటం మినహా కొండకోపులో దొరలూ కనుపించలేదు

పట్టాకత్తిచేత పుచ్చుకొని, అటువేపుకు పడిపడిగా పడిచి పోతున్నయ్ త్రోవలో దొరుదొరుకుతున్న మృగాలన్నీ కూలన్ను చూసి మరింత భయపడి, ప్రాణాలకు తెగించి బాటకు యిరువైపులా పున్న క్రిందివేపు దొరియల్లోకి దూకేస్తున్నయ్ ఆబేవాల అరుపులతో చుట్టూవున్న కొండకోనలన్నీ మారొల్లగి పోతున్నయ్

ఉత్తరదికకొండకోపు మీదికి దృష్టిని లగ్నంచేసుకుని కూలన్ చకాచకా పడిచి పోతున్న ఆకొండబారి బహుపన్నంగా వుండి పరుగు తీయటానికి వీలులేదు బాటకు అడ్డముగా పున్న తీగలను తన కత్తితో ఛేదించుకుంటూ వీరైనంత తొందరగా పడుస్తున్నది

కూలన్ కొండకొమ్ము చేరుకునే సరికి జాబాపు అస్తమయం కావస్తున్నది కొండకొమ్మున నిల్చుని చుట్టూ కలియజూచింది. కడిచేతివేపున వున్న కొండ దొరియలో ఆజానుబాహుడైన ఒక యువకుడు ఒక ఎలుగుబంటితో పోరాడుతూ కూలన్ కంట బడ్డాడు ఆ ఎలుగుబంటి బాగా బలిసి మదించి వుంది అతనిచేతిలో ఒక చిన్ని బాకు మినహా మరో పెద్ద ఆయుధమేమీ లేదు కాని తన వంట్లో వున్న శక్తినంతా విజృంభించుకుని అత్యంత సాహసంతో ఆమృగాన్ని ఎదుర్కొని పోరాడుతున్నాడు భీభత్సంగా అరుచుకుంటూ ఆమృగం అతనిమీదికి రొగబడి తలబద్దుకు నమిలెయ్యటానికి ఉరుకుతోంది అతను దానికంటే భీభత్సంగా గర్జించుతూ దానిమీద కలబడి చేతిలోవున్న బాకుతో దాని ఒళ్లంతా జల్లెడకూట్లక్రింద కుమ్మి పారేస్తున్నాడు ఆమృగం కూడా అతని దేహమంతా పంజాగోళ్లతో చీరి రక్త పరదలు చేస్తోంది ఆ సుపక చీకట్లో మనిషీ, లెయలను బండీకూడా ఒకే మోస్తరుగా కనుపించుకున్నారు

ఉన్నట్టుండి ఆ లెయలను అతని ఛాతీమీద పంజాతో బలంగా ఒక పరుపుపరిచి, పట్టెడు లావుకండను పీకింది యువకుడు క్రిందపడిపోయాడు శత్రువులాంగిపోయాడనిగ్రహించగానే ఆ మృగం మరింతతీవ్రంగా విజృంభించి పెద్దపెట్టున విలయంగా అరుచుకొంటు అతని మీదికి లంఘించి, తలబట్టుకు నమిలివేయటానికి ప్రయత్నించుతోంది

కూలన్ కొండకోపు మీదినుంచి, కపాలం పగిలిపోయేట్టు విలయంగా కొట్టుపెట్టి అమాంతం పైనుంచి దొరియలోకి దూకేసింది,

ఆశకపని ఆ లెయలనుబంటి కంగారుగా తలపైకెత్తి కొండకోపు వంక చూసింది కూలన్ పట్టాకత్తితో దాని తల కన్నున తెగి వ్రేలాడి పోయింది

క్రిందపడివున్న యువకుడు గబగబాలేచి ఒళ్ళు దులుపుకుంటున్నాడు చెదరి చీకాకైపోయిన ఆలెయలను, ఆ లెయలగ చర్మపు చెడ్డీ, ఆకండలు తేరిన దేహమూ, చేతిలో ఆబాకూ ఆ యువకుడు మానవాకృతి ధరించి భూర్జాన్ పర్వతాగ్రాన సంచరించుతున్న గోలీ దేవతలా వున్నాడు

అతన్ని చూడగానే కూలన్‌కు పంచప్రాణాలూ లేచివచ్చినయ్! ఏదో మహోపద్రవంతో ఒళ్ళు తెలియకుండా పెద్దపెట్టున "పళపళా" విరగబడినవ్వి, రివ్వునపోయి అతని కంఠాన్ని పెనవేసుకుంది పట్టరాని ఉత్సాహంతో, చెక్కిలి పందువని కరిచెయ్యడానికి ప్రయత్నించుతోంది ఆ యువకుడు, సింహంలా గర్జించి కూలన్ను ఒక్కతోపు పనపక్కతోసేసి వదిలించుకున్నాడు కూలన్ ఆశ్చర్యపడి, అతని వంక కంగారుగా చూస్తోంది అతను మరో పర్యాయం చిరాకుపడ్డ పులిలా చీదరింపుగా అరిచి చెంగుపడుతూ ప్రక్కనున్న పొదల్లోకి జొరబడ్డాడు కూలన్ కూడా అతనితోపాటు గుప్పున ఆ పొదలోకి దూకేసింది

ఆ పొదకట్ల మధ్యనుంచి ఆ యిద్దరూ ఒకరివెనుకఒకరు త్రాచుపాములా ఎగబడి పోతున్నారు ఆ యువకుడు పరవారి కొండకోపుకు ఎగబాకి అక్కడినుంచి చివాల్న వెనక్కుదిరిగి ఉరిమిచూచాడు కూలన్ కూడా కోపుమీదికి వచ్చేసింది ఆ యువకుడు మళ్లా ఒకపర్యాయం చిరాకుగా అరిచేసి, అక్కడినుంచి, కిందపక్కనున్న మరొక దొరియలోకి రుయడంచేతి వైపుగా దూకేశాడు 'మేరా! పెమూ!' అంటూ కలవరంగా కేకపెట్టి కూలన్ కూడా ఆ దరియలోకి దూకేసింది

కొండకొమ్ముమీదినుంచి చూస్తే, పొదకట్లతోనిండి చీకట్లు అలుముకుపోయివున్న ఆ కొండదొరియ భీభత్సంగా కనుపించుతోంది కొండకోపుకుపైగా ఆకాశంలో నెలవంక పొడుస్తోంది

'డిసర్టహాక్'

'యూనివర్సల్ ఇంటర్ నేషనల్' వారు ఆంగ్లభాషలో తయారుచేసిన ఈ వర్ణచిత్రాన్ని ఈ వారం మద్రాసు న్యూగ్లోబ్ థియేటర్‌లో విడుదల చేశారు మధ్యప్రాచ్యపు ఎడారుల జీవితానికి ప్రతిబింబరూపమైనదిగా తలపబడుతున్న ఒక శృంగార కొండవాడి కథాల్లో నాయకపాత్ర నిర్వహించిన చిత్రం కథా సంవిధానం కొంచలైన విషయాలు ఎలావున్నా సెట్టింగులు వగైరాల పటాటోపాలు మాత్రం విభ్రాంతి గొలుపుతున్నయ్

జూదూ

'కర్దార్ ప్రొడక్షన్స్' వారు నిర్మించిన హిందీ చిత్రం దీల్లో నటించిన జయవంత్, సురేష్‌లు ప్రధానపాత్రలు నిర్వహించారు ఆదినుంచి తుదివరకూ చిత్రం ఉత్సాహ జనకంగా వుంది బృందగానాలు, జానపద నృత్యాలు నిరిచిగా వున్నయ్ ఈ చిత్రంలో సంగీత దర్శకులు నౌషాద్ ఒక విజయాన్ని సాధించారని చెప్పవచ్చు నటించిన జయవంత్ మంచి నర్తకుడుగా నటించింది

నవ్వితే నవరత్నాలు అనే చిత్రంలో హాస్యనటుడు శ్రీ అడ్డాల నారాయణ రావు గారు

సినిమా

జనతా (పల్లావరం)	'సంసారం'	తెలుగు
వెల్లింగ్టన్	'బాబుల్'	(హిందీ)
అశోక్	'జాదూ'	,,
స్టార్	'మలేసియా'	,,
పెలెస్టు	'సంగీత్'	,,
చిత్రా	'ఆకాష్'	,,
ప్రభాత్, పాకర్	'వాఫా'	,,
రాజకుమారి	'సౌదామిని'	(అరబిక్)
పారగన్, ప్రకాశ్, లక్ష్మి	'ఒకరాత్రి'	,,
నవీన్	'అపూర్వ సహోదరులు'	,,
శ్రీకృష్ణ, కాసినో, నవీన్, కపాలి, జానకీరాం	'పాతాళభైరవి'	,,
సినిమా సెంట్రల్	'కన్నతి'	,,
New Globe:	Desert Hawk	
Roxy:	Tap Roots	
Midland	It is a Great Feeling	
New Elpinstone	Let us Dance	

ఫిలిం విచారణ సంఘంవారి నివేదిక

ఫిలిం విచారణ సంఘంవారు తయారు చేసిన నివేదికను, కేంద్ర ప్రభుత్వం, పరిశీలన నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వాలకు పంపినట్లు తెలుస్తున్నది రాష్ట్ర ప్రభుత్వశాఖ, ఆయా రాష్ట్రాలు ఫిలిం సెన్సార్ బోర్డులకూడా ఈ నివేదికను పరిశీలించి తమ అభిప్రాయాలను కేంద్ర ప్రభుత్వానికి అందజేస్తారని తెలుస్తున్నది

ప్రకటన

సోడా వాటర్ సామానులకు అనగా

గాస్, సిలిండర్లు, ఎసెన్సులు, కార్బిక్ ఆసిడ్‌కార్కులు, సీసాలు, రసాయనములు, లేబిల్సు వగైరాలకు మాతో లావాదేవీలు జరపండి ధరలు మిక్కిలి ఆకర్షణీయమైనవి నేడే ధరల జాబితాలకు వ్రాయండి

Messrs Mukherjee & Sons,
3 Ezra Street, Calcutta 1
(Tel add Tardasu Calcutta)

మల్లీయుద్ధమా-అనిఅడగటంఏమిటి?

రావి రాకపోవి ఇందంతా వీరుడుందారి!!

మీమీ తర్క మేహ తువ్వాయులు వెంటనే తడుక్కుకొండి:—"ఆలస్యం అమృతం విషం"

—నేడే ఈ దిగువవారికి వ్రాయండి—

రెడ్డి అండ్ కో [రిజిస్టర్డు]
గోపాలపురం P O తూ గో జిల్లా.
వయా: తణుకు

అప్పులు

సులభమైన మరతులమీద అప్పులు

మేర్పాటు చేయబడును మీకు కావలసిన అక్షరములను తెలుపుతూ ఇంగ్లీషులో వ్రాయండి

G S Monga Ltd,
Post Box No 119, BARODA

ప్రింటింగు ప్రెస్-అమ్మకము

యం యస్ యం మెయిను ప్రెసు

మీద తెలుగు యింగ్లీషులలో అన్నిరకములు టైపులు అన్ని పరికరములుగల ప్రెస్ అమ్మబడును వివరములకు: బాక్సు నం 5/1022 C/o ఆంధ్ర పత్రిక, మద్రాసు

కావలెను

అనకాపల్లి మునిసిపాలిటి, అనకాపల్లి

దిగువ ఉద్యోగములకు అర్హతగల

అభ్యర్థులనుండి 18-6-1951 వరకు వరభాస్తులు కోరబడుచున్నవి వరభాస్తుదారులు తమ వయస్సు, కులము, విద్యార్హతలు తెలియ పరచవలెను

1 ఒక సైన్సు వి ఇడి. ఫీజిక్సు మెయిన్ రు 75-5-145
2 ఒక మూ ధ మూ టి క్సు వి. ఇడి, రు 75-5-145
3 ఒక హిస్టరీ వి ఇడి, రు 75-5-145
4 ఒక జూనియర్ ఇంజనీర్లు, ఎల్ ఎం ఇ అర్హతలు రు 75-5-145
5. కొయ్యపనిలో యిద్దరు క్రాఫ్ట్ ఇన్స్ట్రక్టర్లు రు 50 2-90
6 ఒక సంస్కృతపండితుడు రు 45 2-95.
7 ఇద్దరు ఫీజికల్ డ్రెయింగు ఇన్స్ట్రక్టర్లు రు 50-2-70-2½-95
8 ఒక హిందీపండిట్ రు 45-2-85
9 ఒక తెలుగు పండిట్ రు 45-2-85
10 టౌన్ ప్లానింగ్ డ్రాఫ్స్‌మన్ I గ్రేడు రు 70-8-115
11 బిల్డింగ్ ఇన్స్పెక్టర్ II గ్రేడు రు 70-8-115
12 క్లీనరు రు 35-1-55

నోటు:—మామూలుగా డియర్‌నెస్ అలవెన్సు యివ్వబడును అన్ని ఉద్యోగముల ఖాయం కావచ్చును 10 నుండి 12 అయిదు ములవరకు గల ఉద్యోగములు 14-10-1944 తేదీ నం 2871 పి హెచ్ జి ఓ లో నిర్దేశించిన అర్హతలుగల యుద్ధం సర్వీసు అభ్యర్థులకు రిజర్వు చేయబడినవి ప్రకటన తేదీ మొదలు రెండు నెలల లోపల యుద్ధంసర్వీసు అభ్యర్థులు లభించనియెడల సదరు ఉద్యోగములు, పైన తెలిపిన కాలపరిమితి గడువు తీరిన తరువాత, సివిలియను అభ్యర్థులచే భర్తీ చేయబడును

కమిషనరు

వారఫలాలు

జూన్ 3 వ తేదీ మొదలు 9 వ తేదీ వరకు

శ్రీ రావినూతల ఆంజనేయులు.

గ్రహస్థితి

రవి-శుక్రులూ రోహిణి బుధుడూ (వృషభం) గురువు (మీనం) శుక్రుడు (కటకం) శని (కన్య) రాహువు (కుంభం) చంద్రుడు (వృశ్చిక, మిధున, కటకాల్లో)

గ్రహరాశ్యంతరయోగములు

8 శుక్రశని (త్రికోణాదశం) 7 బుధశని (కోణం) 8 రవి సెల్ఫ్యాక్ (కోణం)

మార్కెట్టు, మార్పులు

8 నుండి వాటాలూ వెండి బంగారాలూ క్రమేణ కొంత పెరుగుతుంది స్పెక్యులేషన్‌లో ఉత్సాహం యుండదు.

మిలగ్న (రాశి) ఫలాలు

మేషం (అశ్విని, భరణి, కృత్తిక 1 పాదం)

ఈవారం 8 4 5 తేదీల్లో వృత్తి ఉద్యోగ పరిస్థితులు సందేహాలతో కూడి యుంటవి స్త్రీలకు ఆరోగ్యం సరిగా యుండదు ఎదురు చూచేవార్తలు ఎంతకూరావు కాని మిత్రులూ సంఘమూ సంతోషం కలిగించకలదు 6, 7 ల్లో విశ్రాంతి అవసరం 8, 9 ల్లో వ్యాపార స్పెక్యులేషన్లూ నూతన యత్నం లాభకరం 9 శుభవార్త

వృషభం (కృత్తిక 2, 3, 4 రోహిణి, మృగశిర 1, 2 పాదాలు)

ఈ వారంలో 8 ఆప్తులవల్లనూ 4 సంఘ వ్యవహారాలలోనూ 5 పెట్టుబడుల వల్లనూ లాభం కలుగుతుంది పైమూడు రోజుల్లో మీరు తలపెట్టి సాధించలేనివేమీ యుండవు ఆరోగ్యాభివృద్ధి కలుగుతుంది 7, 8 ల్లో ఆశాభంగం కలిగే సూచన లున్నవి డబ్బును జాగ్రత్తగా వాడుకొనండి 9 ప్రయాణం లాభకరం ఆప్తుల సహాయం కొంత కలుగుతుంది 8 శుభవార్త

మిథునం (మృగశిర 3, 4 పాదాలు ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పాదాలు)

ఈ వారంలో 8, 4, 5 ల్లో మీరు ఎటు పోబోయినా ఆపకలవాలూ ఏది చేయబోయినా ఆటంకాలూ ఎక్కువగా యుంటవి 6, 7 ల్లో మీ హోదా పెరుగుతుంది ఆప్తులనూ మిత్రులనూ కలుస్తారు శుభ పుణ్యకార్యాలు నిర్విఘ్నంగా నెరవేరుతవి పెట్టుబడులకూ పరిస్కారాలకూ మేలు 8, 9 ల్లో మీ అజాగ్రతకు మీరే విచారిస్తారు స్పెక్యులేషన్ పెట్టుబడులూ వద్దు

కర్కాటకం (పునర్వసు 4, పుష్యమి, ఆశ్లేష)

ఈ వారంలో 8, 4, 5